
సాక్షి తిరుపతి

ఆదివారం । 11 । మే । 2025



ఎవడ్రా ఆపేది?

వెంకటగిరి నియోజకవర్గం, కలువాయి మండలంలో రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. అడ్డొస్తే దాడులకు తెగబడుతోంది. - 10లో



విమానాశ్రయంలో మాక్‌డ్రిల్

ఇండో-పాక్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో తిరుపతి విమానాశ్రయంలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. - 10లో



గంగమ్మకు సారె సమర్పణ

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మకు మంత్ర మహేశ్వరి శ్రీశక్తిపీఠం రమ్యానంద భారతి సారె సమర్పించారు. - 10లో

న్యూస్‌రీల్

తిరువణ్ణామలైకి ప్రత్యేక బస్సులు

తిరుపతి అర్బన్: గురుపౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని తిరువణ్ణామలైకి జిల్లా నుంచి ఆది, సోమవారాలు 160 ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేశారు. తిరుపతితోపాటు జిల్లాలోని పలు డిపోల నుంచి సర్వీసులను అందుబాటులో ఉంచినట్టు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

ప్రయివేటుకు ఆర్టీసీ విచారణ కేంద్రాలు



ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన విచారణ కేంద్రం

తిరుపతి అర్బన్: తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లోని ఆర్టీసీ విచారణ కేంద్రాలను ప్రభుత్వం ప్రైవేటుకు కట్టబెట్టింది. ఓ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో అవుట్ సోర్సింగ్ వాళ్లకు బాధ్యతలు అప్పగించారు. ఆ మేరకు శనివారం నుంచి తిరుపతి బస్టాండ్‌లోని విచారణ కేంద్రాల నిర్వహణ వారి ఆధ్వర్యంలో సాగుతోంది. తిరుపతి బస్టాండ్ ఆధారంగా రోజూ లక్ష మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో తిరుపతి సెంట్రల్ బస్టాండ్ పరిధిలోని శ్రీహరి బస్టాండ్, శ్రీనివాస బస్టాండ్, పల్లె వెలుగు బస్టాండ్లలో ఒక్కో విచారణ కేంద్రం చొప్పున నిర్వహిస్తున్నారు. అయితే ఆర్టీసీ కండక్టర్లే విచారణ కేంద్రంలో పనిచేస్తున్నారు. ఇటీవల కండక్టర్ల కొరత ఉందంటూ ఓ కాంట్రాక్టర్‌కు విచారణ కేంద్రం బాధ్యతలు అప్పగించారు. ఆ మేరకు 14 మందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో తీసుకున్నారు. అయితే ఈ అంశంపై ఆర్టీసీ ఉద్యోగులు మండిపడుతున్నారు.

మురళీనాయక్‌కు ఘన నివాళి



ఎస్వీయూలో వీర జవాన్ మురళీనాయక్‌కు నివాళులర్పిస్తున్న జీజేఎస్ నాయకులు

తిరుపతి సిటీ: దేశం కోసం కదనరంగంలో శత్రువులతో వీరోచితంగా పోరాడి అశువులు బాసిన భరతమాత ముద్దు బిడ్డ మురళీనాయక్‌కు ఘన నివాళి అర్పించారు. శనివారం ఎస్వీయూలో జరిగిన ఈ కార్యక్రమంలో జీజేఎస్ వ్యవస్థపక అధ్యక్షుడు మహేంద్రనాయక్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా దేశ భద్రత కోసం సరిహద్దుల్లో పోరాడి ప్రాణాలర్పించిన వీర జవాన్ శహీద్ మురళీనాయక్ ఆశయసాధనకు యువత నడుం బిగించాలన్నారు. ఆయన చూపిన అపార ధైర్యం, అంకితభావం, సేవా నిబద్ధత ఈ తరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.

విద్యుత్ బస్సు డ్రైవర్ల నిరసన

తిరుపతి అర్బన్: తిరుమలకు నడుస్తున్న విద్యుత్ బస్సు డ్రైవర్లకు సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడంతో శనివారం అలిపిరి డిపో వద్ద మూడు గంటలపాటు నిరసన వ్యక్తం చేశారు. దీంతో తిరుమల భక్తులకు విద్యుత్ బస్సుల కొరత నెలకొంది. అనంతరం ఆర్టీసీ అధికారులు రెండు రోజుల్లో జీతాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో తిరిగి యథావిధిగా విధులకు వెళ్లారు.





హనుమంత వాహనంపై ఊరేగుతున్న లక్ష్మీనరసింహుడు(ఇన్‌సెట్) ఆకట్టుకున్న నృత్యం

వెంకటగిరి నియోజకవర్గం, రాపూరులోని పెంచలకోనలో శ్రీపెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. శనివారం ఉదయం హంస వాహనంపై, రాత్రి హనుమంత వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

– రాపూరు





తిరుపతి తాతయ్యగుంట గంగజాతరలో భాగంగా శనివారం దొర వేషధారణలో భక్తులు అలరించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

– తిరుపతి కల్చరల్

దేవతామూర్తుల వేషధారణలో చిన్నారులు(ఇన్‌సెట్) విశేష అలంకరణలో గంగమ్మ

ఉపాధికి నిధుల్లేవ్!

జిల్లాలో ఉపాధి హామీ పథకం నిధుల్లేక నీరసిస్తోంది. చేసిన పనులకు బిల్లులు ఇవ్వక కూలీలు దొక్కలు మాడ్చుకోవాల్సి వస్తోంది. అప్పులు చేసి నిర్మించిన నీటి తొట్టెలకు వడ్డీలు కట్టలేక అవస్థలు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. గత మూడు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొన్నా కూటమి ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

వేధిస్తున్న నిధుల కొరత

- సిబ్బందికి జీతాల్లేవ్
- కూలీలకు వేతనాలూ కరువు
- చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు లేవు
- మేకపోతు గాంభీర్యం చూపుతున్న కూటమి నేతలు



చిల్లకూరు మండలం, ఉడతావారిపాలెంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

చిల్లకూరు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోంది. పనులు చేసి మూడు నెలలవుతున్నా ఇంతవరకు బిల్లులు మంజూరు కాలేదని కూలీలు ఆవేదన చెందుతున్నారు. ఉపాధి పథకం కింద గత ఐదు నెలలుగా చేపట్టిన ఏ ఒక్క పనికీ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయలేదని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు.

మేం చూడం బాబోయ్!

కూటమి నాయకులు నిబంధనలు పాటించకుండా.. నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేసి గ్రామాల్లో ఇష్టానుసారంగా సీసీ రోడ్లు, డ్రైన్‌లు నిర్మించారు. వీటికి పూర్తి స్థాయి నగదు చెల్లింపులు జరగాలంటే క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించాలి. వీటిని ఎక్కడ ఓకే చేస్తే సోషల్ ఆడిట్‌లో తమ మెడకు చుట్టుకుంటుందోనని వారు మిన్నకుండిపోతున్నట్టు సమాచారం. ఫలితంగా బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతున్నట్టు సమాచారం.

కూటమి నేతలకే నీటితొట్టెలు

ఉపాధి పథకం కింద పశువులు ఉన్న రైతులకు షెడ్‌లు, మూగజీవాల పెంపకందారులకు నీటి సౌకర్యం కోసం నీటి తొట్టెలు కూటమి నేతలే సొంతం చేసుకున్నారు. ఒక్కో షెడ్డుకు రూ.2 లక్షల వరకు మంజూరు చేయాల్సి ఉంది. అయితే జీఎస్టీ బిల్లులు పెడితేనే పూర్తి స్థాయిలో బిల్లులు మంజూరు చేస్తామని అధికారులు తేల్చిచెప్పారు. లేకుంటే రూ.1.4 లక్షలు మంజూరు చేస్తామని మెలికపెట్టడంతో కూటమి నేతలు బావురమంటున్నారు.

అప్పులు చేసి పనులు చేసినా..!

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో ఆ పార్టీల నాయకులు ఇబ్బడిముబ్బడిగా సీసీ రోడ్లు, క్యాటిల్ షెడ్లు, సీసీ డ్రైన్లు నిర్మించారు. మొదట్లో కొంత నగదు మంజూరు కావడంతో జబ్బలు చరిచారు. ఆపై పనులు పూర్తి చేసి ఐదు నెలలుకుపైగా అవుతున్నా పూర్తి స్థాయిలో బిల్లులు రాకపోవడంతో లబోదిబోమంటున్నారు.

జిల్లా సమాచారం

మండలాలు:	33
పంచాయతీలు:	806
ఉపాధి కూలీలు:	2.12 లక్షలు
పశువులకు నీటి తొట్టెలకు అనుమతులు:	2.636
పూర్తి చేసినవి:	966
గొర్రెలు, పశువులకు సంబంధించిన షెడ్లు:	1647
పూర్తి చేసినవి:	1278
సోప్ పిట్‌లు (రూ.6 వేల విలువతో):	12,344
పూర్తి చేసినవి:	6,568



పశువుల షెడ్‌లను పరిశీలిస్తున్న జిల్లా డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ (ఫైల్)

వ్యవసాయ పనులకు పోతున్నా



ఉపాధి పనులకు వెళ్తున్నా. కానీ పూర్తిస్థాయిలో నగదు చెల్లించడంలేదు. విధిలేక వారంలో రెండు రోజులు వ్యవసాయ పనులకు వెళ్తున్నా. నెల రోజులుగా పనిచేసినా ఇంతవరకు బిల్లులు మంజూరు చేయలేదు. ఎలా బతకాలి.? –సుధాకర్,ఆరూరు, చిట్టమూరు మండలం

నాలుగు వారాలుగా బిల్లులివ్వలేదు



మా ఊరిలో కరువు పనికి వెళ్తున్నా. గతంలో వారానికి ఒకసారి మస్టర్లు చూసి నగదు చెల్లించేవారు. కానీ ఇప్పుడు నాలుగు వారాలుగా బిల్లులు చెల్లించలేదు. వెంటనే నిధులు మంజూరు చేయాలి.

– రమణయ్య, తిన్నెలపూడి, కోట మండలం

డబ్బులు ఇవ్వడం లేదు



ఎండలు మండి పోతున్నాయి. అయినా కరువు పనికి పోతున్నా. నాలుగు వారాలుగా డబ్బులు ఇవ్వలేదు. పనికి పోయి వస్తేనే ఇంట్లో గడిచేది. పూటగడవడం కష్టంగా ఉంది.

– పద్మమ్మ, అంబలపూడి, బాలాయపల్లి మండలం

ఐసీడీఎస్‌లో ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు

తిరుపతి అర్బన్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పలు ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ విభాగం జిల్లా అధికారి వసంతబాయి తెలిపారు. ప్రధానంగా శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరి, కోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో కుక్, నైట్ వాచ్‌మన్, హౌస్ కీపర్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మ్యూజిక్, పీడీ ఇన్‌స్పెక్టర్, యోగా టీచర్ పోస్టులకు మహిళలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 12 నుంచి 20వ తేదీలోగా దరఖాస్తులు పోస్టు ద్వారా లేదా కలెక్టరేట్‌లోని ఐసీడీఎస్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నెలకు వేతనం రూ.7,944 నుంచి రూ.10 వేల వరకు ఉంటుందని తెలిపారు. 1-07-2024 నాటికి 30 నుంచి 45 ఏళ్ల వయోపరిమితి ఉండాలని సూచించారు. ఓసీ అభ్యర్థులు దరఖాస్తుల సమయంలో రూ.250, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.200 డీడీ లేదా బ్యాంక్ చెక్కు రూపంలో ఇవ్వాలని పేర్కొన్నారు. తిరుపతి.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు ఉన్నాయని ఆమె తెలిపారు.

హెడ్ మాస్టర్లుగా నియమించాలి

తిరుపతి ఎడ్యుకేషన్ : సెకండరీ గ్రేడ్ టీచర్లను ఆదర్శ ప్రాథమిక పాఠశాలల హెడ్‌మాస్టర్లుగా నియమించాలని ఎస్టీయూ రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. తిరుపతి బైరాగిపట్టెడలోని ఎస్టీయూ భవన్‌లో శనివారం ఆ సంఘ ముఖ్యప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎల్‌ఎఫ్‌ఎల్, పీఎస్ హెచ్‌ఎంలుగా సెకండరీ గ్రేడ్ టీచర్లను నియమించారని గుర్తుచేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జగన్నాథం, రాష్ట్ర కౌన్సిలర్ రామాంజనేయులు మాట్లాడుతూ జూన్ 5 నుంచి తలపెట్టిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలను మండల కేంద్రాల్లో నిర్వహించాలని, ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వాలని కోరారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు, నాయకులు వాసు, వెంకటరమణ, మురళీకృష్ణ, శ్రీనివాసులు, భవన పాల్గొన్నారు.

షార్‌లో భద్రత కట్టుదిట్టం



సీఐఎస్‌ఎఫ్ డీఐజీ సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం

సూళ్లూరుపేట: సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ కేంద్రానికి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. శనివారం సీఐఎస్‌ఎఫ్ డీఐజీ సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్, సబ్‌మెరైన్ పోలీస్ శాఖలతో షార్‌లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రతపై పలు అంశాల గురించి చర్చలు జరిపారు.

భారత్-పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న యుద్ధవాతావరణం నేపథ్యంలో షార్ కేంద్రాన్ని కాపాడుకోవడానికి భద్రతా సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండేందుకు నిర్ణయం తీసుకున్నారు. షార్ కేంద్రంలో పనిచేస్తున్న భద్రతా సిబ్బందికి సెలవులను రద్దు చేశారు. సెలవుల్లో ఉన్న వారిని కూడా అందరినీ రప్పించారు. షార్‌లో ఉన్న రాడార్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.



షార్‌లో సీఐఎస్‌ఎఫ్ భద్రతా సిబ్బంది మాక్‌డ్రిల్

శనివారం గేట్ నం.1బీ వద్ద సుమారు 70 మంది సీఐఎస్‌ఎఫ్ సిబ్బందితో మాక్‌డ్రిల్ నిర్వహించినట్టు సీఐఎస్‌ఎఫ్ డీఐజీ సంజయ్‌కుమార్ తెలిపారు. సీఐఎస్‌ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజిత్‌కుమార్, డిప్యూటీ కమాండెంట్ ఎన్‌కే.గౌర్, సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, ఇంటిలిజెన్స్ బ్యూరో అధికారులు, శ్రీహరికోట పోలీసుల, మెరైన్ పోలీసులు పాల్గొన్నారు.

రెండో సెక్షన్ ఇవ్వాలి

తిరుపతి ఎడ్యుకేషన్ : ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45 దాటితే రెండవ సెక్షన్ ఇవ్వాలని ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ డిమాండ్ చేశారు. తిరుపతి బైరాగిపట్టెడలోని ఆపస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సంఖ్య 45 దాటితే రెండవ సెక్షన్, ఆ తరువాత ప్రతి 30 మంది విద్యార్థులకు అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎం.చక్రపాణి మాట్లాడుతూ ఏయే స్కూల్లో ఎంతమంది విద్యార్థులున్నారో ఫైనలైజ్ చేయకుండానే బదిలీలు చేద్దామని చెప్పడం సబబుకాదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గట్ల సాంబిరెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకు ప్రత్యేక సబ్ కమిటీ వేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి దివాకర్, కార్యవర్గ సభ్యులు సుభాష్‌చంద్రదాస్, జిల్లా అధ్యక్ష, గౌరవాధ్యక్షులు టీ.నాగరాజు, ప్రసాద్‌రాజు, జిల్లా కోశాధికారి పట్టాభి, నాయకులు ప్రసాద్, వై.శ్రీనివాసులు, నిరంజన్, పురుషోత్తంరాజు, జ్యోతిర్మయి పాల్గొన్నారు.



భావప్రకటనా స్వేచ్ఛపై ఎదురుదాడి

- పేరుకుపోయిన ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు
- అవస్థలు పడుతున్న విద్యార్థులు
- 20 లక్షల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ఏదీ?
- తప్పును ఎత్తి చూపితే కేసులు, దాడులా?
- 'సాక్షి'తో మాజీ ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు

తిరుపతి సిటీ: 'ప్రజాస్వామ్యంలో భావప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక హక్కు. రాష్ట్రంలో అలాంటి హక్కుకు భంగం కలిగేలా ఘటనలు జరగడం ప్రమాదకరం. పత్రికా స్వేచ్ఛను హరించే చర్యలు చట్ట విరుద్ధం. ప్రభుత్వం చేసే తప్పును ఎత్తి చూపితే కేసులు, భయభ్రాంతులకు గురిచేసేలా దాడులు చేయడంలో అంతర్య మేమిటో అర్థంకాని పరిస్థితి.'.. అని మాజీ ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గత ఏడాదిగా సాగుతున్న పాలనపై తన అభిప్రాయాన్ని 'సాక్షి'తో పంచుకున్నారు. ఇంకా ఏమన్నారంటే..

బలహీన పడుతున్న విద్యావ్యవస్థ

రాష్ట్రంలో పాఠశాలలు బలహీన పడే పరిస్థితి నెలకొంది. 9 రకాల పాఠశాలల ఏర్పాటు అనే కాన్సెప్ట్‌తో ప్రభుత్వం నూతన సంస్కరణలను ప్రవేశపెట్టింది. దీంతో వందల సంఖ్యలో పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉంది. సుమారు 10వేల ఉపాధ్యాయ పోస్టులు సర్‌ప్లస్ కానున్నాయి. గత ప్రభుత్వంలో మ్యాథ్స్, ఇంగ్లిష్ ఉపాధ్యాయులకు ఇచ్చిన ప్రమోషన్లు రద్దు కానున్నాయి. కార్పొరేట్, ప్రైవేటు సంస్థలు విలయతాండవం చేయనున్నాయి. ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నాడు-నేడు పథకంతో గత ప్రభుత్వం పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించింది. మరికొన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాల్సి ఉంది. వాటిని పట్టించుకోవడం లేదు. 17 మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని గత ప్రభుత్వ చర్యలు తీసుకుంటే, కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడం సరైన పద్ధతి కాదు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు

డీఎస్సీపై ఆంక్షలు దారుణం

మెగా డీఎస్సీ పేరుతో 16 వేల పోస్టులకు పైగా విడుదల నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం అందులో ఆంక్షలు విధించడం దారుణం. అభ్యర్థుల వయోపరిమితి 47కు పెంచాలి. అభ్యర్థుల ప్రిపరేషన్‌కు కనీసం 90 రోజులు గడువు ఇవ్వాలి. అర్హతల పేరుతో మార్కుల శాతం పరిగణనలోకి తీసుకునేలా నిబంధనలు విధించారు. డీఎస్సీ పరీక్షల నిర్వహణలో ప్రతి జిల్లాకు వేర్వేరుగా ప్రశ్న పత్రాలు ఇవ్వాలి.

తప్పు ఎత్తిచూపే హక్కు మీడియాకుంది

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవహార శైలి ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉంది. భావప్రకటనా స్వేచ్ఛపై ఎదురుదాడికి దిగుతోంది. ప్రభుత్వం చేసిన తప్పును ఎత్తి చూపే హక్కు పత్రికలకు, మీడియాకు ఉంది. అలాంటి వాటిని స్వీకరించి తప్పులను సరిదిద్దుకోవాలి. కానీ అలా జరగకపోగా మీడియా ప్రతినిధులపైన, కలం కార్మికులపైన దాడులు చేయడం దారుణం. భయపెట్టడం, కేసులు బనాయించడం దారుణం. ప్రతికా స్వేచ్ఛను హరించడం రాజ్యాంగ విరుద్ధం.

20లక్షల ఉద్యోగాల మాటేంటో

నిరుద్యోగులకు ప్రతి నెలా నిరుద్యోగ భృతి రూ.3వేలు, 20 లక్షల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండ్ విడుదల హామీలు ఏమయ్యాయో. ప్రైవేటు రంగాలలో ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు పారిశ్రామిక, ఐటీ రంగాలను అభివృద్ధి చేయాల్సి ఉంది. ఇంతవరకు ఆ దిశగా అడుగులు పడలేదు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో సుమారు 2 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాలి.

సంక్షేమం గాలికే

కూటమి ప్రభుత్వం అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది. రైతులకు అన్నదాత సుఖీభవ, ప్రతి కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకాలు నిర్వీర్యమయ్యాయి. వాటి ప్రస్తావనే ఎత్తడం లేదు. పీ4, స్వరాంధ్ర 2.0 అంటూ స్వప్నలోకంలో ప్రగతి జరుగుతున్నట్లు ఉంది. రాబోయే నాలుగేళ్లలో అభివృద్ధి, సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్న గ్యారంటీ లేదు.





బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.99,800
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.9,045
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.99,100
రిటైల్ వెండి గ్రాము	రూ.102.10

క్లుప్తంగా

డిగ్రీ పరీక్షా ఫలితాలు విడుదల

తిరుపతి సిటీ: ఎస్వీయూ పరిధిలో గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రాజమాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఫలితాల కోసం వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

శ్రీవారి దర్శనానికి 10 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. క్యూకాంప్లెక్స్‌లో 14 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 68,213 మంది స్వామిని దర్శించుకున్నారు. 29,635 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.45 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టికెట్లు లేని వారికి 10 గంటలు పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది. ఇదిలా ఉండగా సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి క్యూలైన్లోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

అనధికారిక డ్రోన్ ఎగురవేస్తే చర్యలు

తిరుపతి క్రైమ్: ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంలో అనుమతి లేకుండా అనధికారిక డ్రోన్ కెమెరాలను ఎగురవేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. తిరుపతి నగరంతో పాటు జిల్లా పరిసర ప్రాంతాల్లో (డీజీసీఏ) డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విధించిన నిబంధనల మేరకు అనధికారికంగా డ్రోన్ కెమెరాలను వినియోగించరాదని పేర్కొన్నారు. డ్రోన్ కెమెరాలను ఎగురవేయాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు.

ఎవడ్రా మన వాహనాలను ఆపేది?

- కలువాయిలో చెలరేగిపోయిన రేషన్ మాఫియా
- మీడియా ప్రతినిధులపై వాహనంతో దాడికి యత్నం

సాక్షి టాస్క్‌ఫోర్స్: 'ఎవడ్రా మన వాహనాలనాపేది.. అడ్డొస్తే తొక్కేయండి. నేను చూసుకుంటా'.. అంటూ రేషన్ మాఫియా కేటుగాళ్లు రెచ్చిపోయారు. అడ్డొచ్చిన మీడియా ప్రతినిధులపైనే దాడికి యత్నించారు. ఈ ఘటన శనివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కలువాయిలో చోటుచేసుకుంది. వివరాలు.. కలువాయి మండలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని కిలో రూ.10 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. ఇలా సేకరించిన బియ్యాన్ని కలువాయి సమీపంలోనే ఓ ప్రైవేట్ స్కూల్ వద్ద నిల్వ చేస్తున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి మిల్లర్లకు ఒక్కో బస్తా రూ.1000 నుంచి రూ.1,500 వందల వరకు విక్రయిస్తున్నారు. ఈ వ్యవహారంలో విజిలెన్స్ ఉద్యోగి కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఆ రేషన్ బియ్యాన్ని శనివారం తెల్లవారు జామున తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న మీడియా ప్రతినిధులు ఆ దృశ్యాలను చిత్రీకరిస్తున్న సమయంలో కేటుగాళ్లు రెచ్చిపోయారు. రేషన్ బియ్యాన్ని తరలిచే వాహనంతో మీడియా ప్రతినిధులను తొక్కేసే ప్రయత్నం చేశారు. చాకచక్యంగా మీడియా ప్రతినిధులు తప్పించుకున్నారు. అపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ట్రాక్టర్‌లో తరలుతున్న రేషన్ బియ్యం

గంగమ్మకు సారె సమర్పణ

తిరుపతి కల్చరల్: జాతరలో భాగంగా శ్రీతాతయ్యగుంట గంగమ్మకు మంత్ర మహేశ్వరి శ్రీశక్తిపీఠాశ్వరి రమ్యానంద భారతి స్వామిని శనివారం పట్టువస్త్రాలతో కూడిన సారె సమర్పించారు. సారెతో ఆలయం వద్దకు చేరుకున్న స్వామినికి ఆలయ ఈవో జయకుమార్, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం రమ్యానంద భారతి స్వామిని గంగమ్మను దర్శించుకున్నారు. రెండు లక్షలు విలువ కలిగిన కెంపు, వజ్రాలతో కూడిన తిలకాన్ని అమ్మవారికి బహూకరించారు.

పాకాలలో శాంతి ర్యాలీ



శాంతి ర్యాలీలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల: పాకిస్తాన్ సైనికుల కాల్పుల్లో వీర మరణం పొందిన సత్యసాయి జిల్లా మురళీ నాయక్‌కు వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త, తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నివాళులర్పించారు. శనివారం మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాకాలలో రైల్వే గేటు నుంచి చిత్తూరు రోడ్డు వరకు సైనికులకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌లో మన దేశ సైనికులు 9 పాకిస్తానీ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి 100 మంది ఉగ్రవాదులను హతమార్చడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. వీరమణం పొందిన మురళీ నాయక్‌కు ఘన నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ సంతోషకరమని ఇకనైనా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సైనికులు, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెల్లి ఇంటికెళ్తూ..!

- రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వరదయ్యపాళెం: తన తోబుట్టువును చూడడానికి వెళ్తూ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. సత్యవేడు మండలం, రేపల్లివాడకు చెందిన ఉదయ్‌కిరణ్ (21) శుక్రవారం రాత్రి మండలంలోని నెలటూరు తాగేలిలో ఉన్న తన చెల్లెలును చూడడానికి తన తల్లితో పాటు మోటారు బైక్‌లో బయలుదేరాడు. అదే మార్గంలో ఎదురుగా వస్తున్న బీఎస్ కండ్రిగ మండలం, ఎన్టీఆర్ నగర్‌కు చెందిన అనిల్ ఢీకొట్టడంతో ఉదయ్‌కిరణ్ మృతి చెందాడు. కేసు దర్యాప్తులో ఉంది.

నాన్ ఎన్‌యూఈటీ అడ్మిషన్లకు దరఖాస్తులు

తిరుపతి సిటీ : జాతీయ సంస్కృత వర్సిటీలో నాన్ ఎన్‌యూఈటీ (నేషనల్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్) శాస్త్రి (డిగ్రీ), ఆచార్య (పీజీ) కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అకడమిక్ ఎఫైర్స్ డీన్ తెలిపారు. ఆచార్య కింద 6 విభాగాలు, శాస్త్రి కింద బీఏ, బీఎస్సీ కోర్సులు ఉన్నాయని తెలిపారు. జాతీయ స్థాయి ఎంట్రన్స్ పరీక్ష ద్వారా కాకుండా డైరెక్టర్‌గా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ నెల 8 నుంచి దరఖాస్తులు ప్రారంభమయ్యాయని, వచ్చే నెల 6వ తేదీ వరకు గడువు ఉందని పేర్కొన్నారు.

చెట్టుపై నుంచి పడి యువకుడి మృతి

చంద్రగిరి: తాటి చెట్టుపై నుంచి పడి యువకుడు మృతి చెందిన ఘటన శనివారం చంద్రగిరిలో విషాదం నింపింది. స్థానికుల వివరాల మేరకు.. కోట గ్రామానికి చెందిన సిద్ధయ్య కుమారుడు మోహన్‌సాయి(24) బీటెక్ పూర్తి చేసి ఇంటివద్దే ఉంటున్నాడు. శనివారం ఇంటికి బంధువులు రావడంతో మోహన్‌సాయి తాటికాయల కోసం గ్రామ సమీపంలోని తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించినా ఫలితం లేకపోయింది.

విమానాశ్రయంలో మాక్ డ్రిల్



విమానాశ్రయం లోపల మాక్ డ్రిల్

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): ఇండో–పాక్ యుద్ధ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని శనివారం రేణిగుంటలోని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి మాక్ డ్రిల్‌ను పర్యవేక్షించారు. విమానశ్రయంలోకి మారణాయుధాలతో అక్రమంగా ప్రవేశిస్తే అనుసరించాల్సిన వ్యూహాలను చేసి చూపించారు. ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సీఐఎస్ఎఫ్ కమాండో బహుదూర్, సీఎస్ఓ.రాజేంద్రప్రసాద్, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసులు, గాజులమండ్యం సీఐ మంజునాథ రెడ్డి, విమానాశ్రయం సీఎస్ఓ, ఇంటెలిజెన్స్ బ్యూరో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలరించిన 'ఆత్రేయ గీతామృతం'



ప్రసంగిస్తున్న ఆచార్య విస్తాలి శంకరరావు, హాజరైన అధికారులు, ప్రజలు

శ్రీసిటీ(సత్యవేడు): శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన 'ఆత్రేయ గీతామృతం' కార్యక్రమం అలరించింది. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకరావు వక్తగా విచ్చేసి ఆత్రేయ గారి సినీ గీతాలు, అందులోని అర్థవంతమైన సాహిత్యం, మాధుర్యం, ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ సినీ సాహిత్యంలో ఓ విశిష్ట మైలురాయి ఆత్రేయ గీతాలన్నారు. మూగమనస్సులు సినిమాలోని 'నా పాట నీ నోట పలకాలి చిలుక'.. 'ముద్దబంతి పువ్వులో మూగ కళ్ల ఊసులో'.. 'నీముక్కుమీద కోపం ముఖానికే అందం' తదితర గీతాలను ప్రస్తావించి విశ్లేషించారు. కార్యక్రమ ప్రారంభంలో చెన్నై వేదవిజ్ఞాన వేదిక సంస్థ కార్యదర్శి కందనూరి మధు సభికులకు ఆచార్య శంకరరావు గురించి పరిచయం చేశారు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ సమన్వయకర్తగా వ్యవహరించారు. శ్రీసిటీ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు, సూళ్లూరుపేట, శ్రీహరికోట, శ్రీసిటీ ప్రాంతాల నుంచి పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన జానపద జాతర



అతిథులను సత్కరిస్తున్న ప్రజాకళా వేదిక ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: ప్రజాకళావేదిక, ఎస్వీయూ విద్యార్థుల సంక్షేమం, సాంస్కృతిక వ్యవహారాల సంచాలకుల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఎస్వీయూలోని సెనేట్ హాల్లో చేపట్టిన మన పల్లె జానపద జాతర శనివారం ఘనంగా ముగిసింది. రెండో రోజు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి సుమారు 300 మందికిపైగా కళాకారులు పాల్గొని జానపద గేయాలను ఆలపించి ఆకట్టుకున్నారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ మురళీధర్, అతిథులుగా గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ప్రముఖ కవి, ప్రిన్సిపల్ డాక్టర్ సి.నారాయణస్వామి, సినీ గీత రచయిత కవి, సురేంద్రరొడ్డ, రుయా ఆస్పత్రి డాక్టర్ రోజారమణి, కల్చరల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, జానపద కళారుడు వేలూరు జగన్నాథం హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అతిథులను, కళాకారులను ప్రజా కళా వేదిక నిర్వాహకుడు జయపాల్ ఘనంగా సత్కరించారు. ప్రజాకళా వేదిక ప్రతినిధులు సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, కేఎం.రత్నం, రెడ్డిప్రసాద్, తెలంగాణకు చెందిన కట్ల శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి పాండురంగారావు, లాలయ్య పాల్గొన్నారు.

వెరిటాస్ సైనిక్ స్కూల్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి

- దేశ రక్షణకు విద్యార్థులను తయారు చేయడమే వెరిటాస్ లక్ష్యం
- వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బీ.శేషారెడ్డి



మాట్లాడుతున్న వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బీ.శేషారెడ్డి

తిరుపతి కల్చరల్: తిరుపతిలో గత 22 ఏళ్లుగా బీఎస్ఆర్ విద్యాసంస్థల ద్వారా క్రమశిక్షణతో కూడి విద్య తో పాటు వేలాది మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఇటు విద్యార్థుల ఉన్నతికి, దేశ రక్షణకు అందిస్తున్న సేవలను గుర్తించి కేంద్రం ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ సైనిక్ స్కూల్ అను మతి పొందడం జరిగిందని వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బీ.శేషారెడ్డి తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ విద్యాసంస్థల ద్వారా ఇప్పటికే సుమారు 20 వేల మంది విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యనందించడంతోపాటు 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. అత్యుత్తమమైన విద్యాప్రమాణాలతో విద్యార్థులకు విద్యతో పాటు శారీరక, మానసిక, మానవీయ విలువలతో కూడిన విద్యనందిస్తున్నట్టు తెలిపారు. రాబోవు కాలంలో ప్రభుత్వ సైనిక్ స్కూలు అనుసంధానంతో కరికులం, యాక్టివిటీస్, కాంపిటీషన్స్ వంటి అన్ని సైనిక్ స్కూల్ సొసైటీ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఇకపై ఆలిండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ పరీక్షల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించిన సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. విద్యాసంస్థలో ప్లస్–1 ఇంటర్‌మీడియట్‌తో స్పెషల్ ఎన్‌డీఏను ప్రారంభిస్తున్నామని, ఈ అవకాశాన్ని ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో వెరిటాస్ సైనిక్ స్కూల్ డైరెక్టర్లు బీ.శ్రీకర్‌రెడ్డి, బీ.సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర ఆవుల దొంగల ముఠా అరెస్ట్



నిందితులతో గాజులమండ్యం పోలీసులు

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): రేణిగుంట, వడమాలపేట, నాయుడుపేట, గూడూరు ప్రాంతాల్లో ఆవులను దొంగతనం చేసి, వాటిని విక్రయిస్తున్న 9 మంది అంతర్రాష్ట్ర దొంగల ముఠాను గాజులమండ్యం పోలీసులు పట్టుకుని కటకటాలకు పంపించారు. పోలీసుల కథనం మేరకు.. తిరుపతి జిల్లాలో ఆవుల దొంగతనాలను నిర్మూలించాలనే ఉద్దేశంతో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ రవిమనోహరాచారి పర్యవేక్షణలో రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో రేణిగుంట రూరల్ సీఐ ఎం.మంజునాథ్‌రెడ్డి నేతృత్వంలో గాజులమండ్యం ఎస్ఐ టీవీ.సుధాకర్, పోలీసు సిబ్బంది ప్రత్యేక నిఘా నిర్వహించారు. తిరుపతి–చెన్నై ప్రధాన రహదారి ఆయిల్ ఫ్యాక్టరీ జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక బొలేరో వాహనంలో ఆవులను రవాణా చేస్తూ కనిపించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో హర్యాణా కు చెందిన 8 మంది, తమిళనాడు ఊత్తుకోటకు చెందిన కబూర్ బాషా అని తేలింది. కబూర్ బాషా ఈ గ్యాంగ్‌ను ఏర్పరిచి గత ఆరు నెలలుగా రేణిగుంట, వడమాలపేట, నాయుడుపేట, గూడూరు ప్రాంతాల్లో ఆవులను దొంగతనం చేసి, వాటిని కసాయికి తరలిస్తునట్టు నిర్ధారణ అయ్యింది. ఈ మేరకు నిందితుల నుంచి నాలుగు ఆవులు, ఒక బొలేరో వ్యాన్, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 9 మంది ముద్దాయిలను అరెస్ట్ చేశారు.

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బేరి స్ట్రీట్ తిరుపతి బ్రాంచ్ (05591), 1-1-12-13, మెయిన్ బ్రాంచ్, బేరి స్ట్రీట్, తిరుపతి, తిరుపతి జిల్లా, ఆం.ప్ర-517501. ఫోన్ నెం.9137105591

స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ.-వేలం అమ్మకపు ప్రకటన

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 మరియు 9 ప్రకారం స్థిరాస్తుల 15 రోజుల అమ్మకం ప్రకటన. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్ తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రుణగ్రహీత(లు): 1(ఎ) శ్రీ పంగాయలపాటి వేణుగోపాల్ నాయుడు, ... 1(బి) శ్రీమతి పంగాయలపాటి లక్ష్మి, ... [illegible]

బాకాయి మొత్తం: తేది.30.04.2025 నాటికి రూ.8,68,860.50 + తదుపరి వడ్డీ & ... [illegible]

రిజర్వు ధర : రూ.47,95,000.00 | ధరావతు: రిజర్వుధరలో 10% | బిడ్ పెంపుదల మొత్తం : రూ.47,950.00

ఇ-వేలం తేది మరియు సమయం: 30-05-2025, మ. 12.00 గం.ల నుండి సా. 05.00 గం. వరకు [illegible]

... https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ...

తేది: 05.05.2025, ప్రదేశం: తిరుపతి — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COMPUTER EDUCATION
ఫ్రీకోర్సులు:DCA,DTP,MS-Office(Lab ఫీ Only) ,Paidకోర్సులు:DCA,PGDCA,DTP, Tally,MS-Office,C,C++,Java,Python,స్పోకెన్ఇంగ్లీష్ etc. SSCT,663,భవానినగర్,తిరుపతి.9440706077

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

Real Estate

FLAT FOR SALE
శ్రీ బాలాజీ గార్డెన్స్ లేఅవుట్, తనపల్లిలో కార్తికేయ టవర్స్–2లో 2BHK, 1200 Sqft, 24 Hrs Water, 99%వాస్తు. 5ఫ్లోర్స్,20ఫ్లాట్స్,Sqft Rs. 2,800 ప్రతి ఫ్లోర్‌పై నుండి క్రిందకు రూ.100 అదనం,ట్రాన్స్‌ఫారం ఛార్జీలు. జనరేటర్,C.C. కెమెరా కలిపి రూ.1,00,000,కార్‌పార్కింగ్ రూ.1,50,000 GSTఅదనం,బ్యాంక్ లోన్ ,తూర్పు & నార్త్‌ఫేస్ ఫ్లాట్లు కలవు. P.S.యాదవ్,✆ 99858 33399.

తిరుపతి తాటితోపు దగ్గర జీవకోన కాలనీలో అపార్ట్‌మెంటు నందు 1750 Sft లతో తూర్పు ముఖం గల ఫ్లాటు అమ్మకానికి కలదు. ✆ 96523 24139.

తిరుపతి పోస్టల్ కాలనీలో 5 వ క్రాస్‌లో గల అపార్ట్‌మెంట్‌లో 1370, 1700 Sft లతో తూర్పు, పడమర ముఖం గల ఫ్లాట్లు అమ్మకానికి కలదు. ✆ 9666 565 762.

FOR SALE
Commercial Building 5287 Sft G+3 Floors, Sale/ Rent . Bahadurpet, Srikalahasthi, Contact Cell: 99338 35165.

HOSTEL FOR RENT
Running Hostel for Rent at Anjaya Nagar, Gachibowli, Hyderabad, Telangana, 33 Rooms, 84 People are there. Call Ph: 9849034815

HOUSE FOR SALE
తిరుపతి కొర్లగుంట మెయిన్ రోడ్డుకు ప్రక్క సందులో పడమటి ముఖం గల 21x60-35 అంకణాల House అమ్మకమునకు కలదు. ✆ 63053 77106.

LEASE / RENT
Commercial Building for Lease / Rent 6426 Sqft, Near Ramanuja Circle, Tirupati, Contact Cell: 98850 85025.

PLOT FOR SALE
తిరుపతి కొర్లగుంట ప్రైమ్ లొకేషన్‌లో 125 అంకణాల కమర్షియల్ బిట్ తక్కువ ధరకే. సంప్రదించండి సెల్: 91609 68886, 98486 25575.

65 లక్షలు, 35 లక్షలు గల ఇల్లు, ప్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన తుడా అప్రూవల్ ప్లాట్స్ కూడా కలవు. సంప్రదించండి సెల్: 94914 55233.

తిరుపతి గంగమ్మ జాతర శుభాకాంక్షలు. తిరుచానూరు to రేణిగుంట రాక ముందే యోగానంద కాలేజీకి ఆనుకొని 40 ఫీట్స్ సీసీ రోడ్స్, UG డ్రైనేజ్, ఎలక్ట్రిసిటీ, TAPS, పార్క్‌తో వెంటనే ఇల్లు, Apartment కట్టుకొనే Tuda అప్రూవల్ గల KVRR HighLands వెంచర్ నందు 100% వాస్తు Plots అమ్మబడును. Call: 95055 02346.

తిరుపతి కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా సాయి మయూరి 1 తుడా అప్రూవల్ లేఅవుట్‌లో దక్షిణ ముఖం Plot 50 అం. అమ్మబడును. ✆ 96768 47963.

TOLET
తిరుపతి నేతాజీ రోడ్డు, 16-1-17, (కర్నాలవీధి) లో S.V.డిజిటల్ బిల్డింగ్ బాడుగకు ఇవ్వబడును. సెల్లార్ (1133 Sqft) + G+2 (1792 Sqft Each). Contact Cell : 9704590289, 9394647470.

M.R.పల్లి, వైకుంఠపురం ఆర్చ్ లోపల, మెయిన్ రోడ్, తిరుపతి నందు 450 Sft షాప్‌కు బాడుగకు ఇవ్వబడును. సంప్ర : 9440046190, 9398439598.

Services

కంప్యూటర్స్ - ల్యాప్‌టాప్స్
కొత్త కంప్యూటర్లు i3/i5/i7 తక్కువ ధరలకు 1సం. వారంటీతో. సెకండ్స్‌కంప్యూటర్లు 6వేలనుండి, సెకండ్స్‌ల్యాప్‌టాప్స్9వేల-25వేలవరకు 3నెలల వారంటీతో కలవు.పాతవి అప్‌గ్రేడ్, ఎక్స్చేంజ్, సర్వీసింగ్ చేయబడును.ప్రయివేట్‌స్కూల్స్,కాలేజీలకు , ఆఫీసులకు బల్క్‌గా తక్కువ ధరలకు ఇవ్వబడును (50% ఇన్‌స్టాల్‌మెంట్స్)S.V.కంప్యూటర్స్,తిరుపతి.8331857429

Wanted

తిరుపతిలో ప్రముఖ నర్సింగ్ కాలేజీ హాస్టల్‌లో పనిచేయుటకు లేడి వంట మనుషులు, అకౌంటెంట్ (M), టెలికాలర్స్, PRO, కంప్యూటర్ ఆపరేటర్ (M), అటెండర్స్ కావలెను. భోజనం + వసతి ఫ్రీ. సంప్ర: 70752 56733.

Wanted Teachers : IIT FACULTY (6-10), Salary: 40K depend on Skills Maths , Physics, Chemistry , English, Contact: 63098 54345.

Wanted Teachers LKG to10th all subjects most urgent Hindi and English, Salary: 30K to 35K. RTS Olympiad and IIT School Mangalam,Tirupati. ✆7893113557.

ప్రముఖ కంపెనీలో టీం లీడర్‌గా తిరుపతి, చిత్తూరు, మదనపల్లిలో పనిచేయుటకు (స్త్రీ/పు) కావలెను. Qua: Inter ఆపైన,సంప్రదించండి.94403 51657.

Job For Electrical Engineers (Diploma @ 5yrs Exp./ BE with 3 Yrs Exp.up to 11KV Voltage), Place: Bangalore, Sal: 41k ESI, PF, ITI Electrician @ 2 Yrs Exp. 28K Salary/ Month. Drop the CV manjuengblr@gmail.com ✆ 9900963657, 9731414179, 08042194442.

తిరుపతి శ్రీకాళహస్తి హైవే మెర్లపాక వద్ద హోటల్ పద్మావతి నందు పని చేయుటకు సప్లయర్స్ కావలెను. ఉచిత వసతి కలదు. ✆ 95504 97002.

Wanted Female Tele Callers (Part / Full Time). Salary + Incentives. Job Location: Tirupati. Contact Cell: 89776 15691.

Sanitary Napkins సేల్స్ చేయుటకు మహిళలు కావలెను. సంప్రదించండి సెల్: 88970 15318, 63019 43007.

Teachers for Primary&Pre-Primary, English must, Montessori Trained Candidates preferred, Attractive Salary @ Mangalam , Tirupati, 9686920968, 9866924765.

తిరుపతి పరిసర ప్రాంతాలలో హోటల్స్, షోరూమ్స్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. భోజన వసతి కలదు. ✆ 9100518607, 9515488473.

కావలెను. కేర్ టేకర్స్ (M/F), నర్సులు, ఆయాలు విజయవాడలో పేషంట్ల ఇళ్ళ వద్దనే ఉండి చూసుకొనుటకు మరియు పిల్లల వారిగా చూసుకొనుటకు జీతం+వ+భో. ✆ 91608 35559, 78158 35561

Virtusa కం అద్భుతమైన వ్యాపార అవకాశం లక్షల్లో కమీషన్, బోనాస్లు, అవార్డ్స్, రివార్డ్స్, ఫారిన్ ట్రిప్, లగ్జరి లైఫ్, Rtd. ఎంప్లాయిస్, చిట్స్, రియల్ ఎస్టేట్, పోస్టల్ ఏజెంట్స్. సంప్ర।। 9121350779.

కన్సల్టెన్సీ కాదు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.7995365999

షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901

విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీ. 20-25000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671

మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12,000/-. సంప్ర : 85507 45286

ప్రముఖ నర్సింగ్ కాలేజీకి రెసిడెన్షియల్ వార్డెన్ మరియు వంట మనుషులు కావలెను. సంప్రదించండి సెల్: 98490 81959, 92469 94064.

తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్ నందు పని చేయుటకు (యువతీ,యువకులు) స్టీవార్డ్స్, ఫ్రంట్ ఆఫీస్ స్టాఫ్ కావలెను. జీతం: 11,000 -15000. 8688115243, 8886526685.

బెంగళూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ (ఆంధ్ర) వంట మాస్టర్లు కావలెను. సంప్రదించండి సెల్: 83109 23118.

శ్రీకాళహస్తి ఏర్పేడు దగ్గర స్టీల్ ఫ్యాక్టరీ నందు పని చేయుటకు సెక్యూరిటీలో అనుభవం గల సెక్యూరిటి ఆఫీసర్ (Ex. సర్వీస్‌మెన్) జీతం : 38,000, 8hrs డ్యూటీ, సెక్యూరిటి సూపర్‌వైజర్స్ (ASO) (జీతం: 24,000) అర్జెంట్‌గా కావలెను. అర్హత : డిగ్రీ, వయస్సు : 48 సం।। లోపు, 4 వీక్లీ ఆఫ్, PF, ESI, కలదు. Ph : 94911 09939.

Online Work From Home Earn Extra Income. Looking for Young & Dynamic People. Contact & 98488 46887

ప్రముఖ కంపెనీకి ఇంటివద్దనుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. అందరూ అర్హులే. ఫోన్: 95504 67459

తిరుపతిలో BRAND BAZAR FOOT WARE షాపు నందు పనిచేయుటకు స్త్రీలు / పురుషులు & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర।। సెల్ : 8502582599.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact 9705444178 9951602970

తిరుపతి, లక్ష్మీపురం సర్కిల్‌లో లేడీస్ హాస్టల్ లో పనిచేయుటకు వంట మాస్టర్లు, హెల్పర్లు, క్లీనింగ్ లేడీస్,వార్డెన్స్(Incharge)కావలెను.మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. 86390 25364.

తిరుపతిలో మెడికల్ షాపులో పనిచేయుటకు 5 సం. అనుభవం మరియు ఫ్రెషర్స్ యువతీ యువకులు కావలెను. సంప్ర: 83285 28372, 90591 25981.

Wanted M/F Hostel Incharges మరియు గోల్డ్ షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ & బాయ్స్ కావలెను. జీతం: 10–15K, Contact: 94915 23201.

చిత్తూరు పెదరుకుప్పంలో ఓ పెద్ద ఆమెను (Paralyzed) చూసుకోవడానికి Nurse/ Care Taker కావలెను. Good Salary + Travel Allowance. Whatsup: 73053 08201.

తిరుపతిలోని 18-30 వయస్సు గల నిరుద్యోగులకు 45రోజులు తాజ్‌హోటల్ లో శిక్షణ ఇచ్చి 14 రాష్ట్రాలలో 7 రంగాలలో ఉద్యోగం ఇవ్వబడును. ఆది, సోమ మంగళ, బుధవారల్లో రిజిస్ట్రేషన్ చేయబడును. ✆ 8309154991.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీ: 18k Ph: 9160900024, 9640400073

సాక్షి హెల్త్‌కేర్

CHEST PHYSICIAN
డా॥ఎస్.సుబ్బారావు,MD(చెస్ట్)ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర కేసులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.ఆర్థో & చెస్ట్‌హాస్పిటల్.DBRరోడ్డు,1stరైట్‌క్రాస్,నారాయణ కాలేజ్ వెనుక,TPT, 0877-2254208, 7416110259.

NEUROLOGIST
డా॥M.సుధాకర్‌రావు, M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, వెంకటరమణ హాస్పిటల్ ప్రక్కన,తిరుపతి, 0877-2250600,9949916060.

DIABETALOGIST
Best Diabetes Physician in Tirupati. Reva Diabetes Clinic, Dr.Rekha Kattula, MBBS, DFM (UK), F.Diab (M.Sc Diabetes, UK). Contact Cell: 6301632678.

EYE CARE CENTRE
డా.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మధురై),Bangalore,Hyd, చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt.Empo's కురీఇంబర్స్‌మెంట్Insurance &(EHS)ఆరోగ్యశ్రీ 2280488,9849012366,Time:9.30A.M-9P.M.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ ఖాతాల్లో ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.